# తొలి వెలుగు

శనివారం,
04 డిసెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## నన్నుకొట్టి చంపేవారు!



చండీగఢ్,తొలివెలుగు: బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ఇటీవల పంజాబ్ రైతులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు కంగన.దీనిపై భగ్గుమన్నరైతులు నిరసనలు వ్యక్తం చేశారు.అయితే.. తాజాగా హోకంగనాకు పంజాబ్‌లో చేదు అనుభవం ఎదురైంది. రోపార్లో ఆమె కారును రైతులు అడ్డగించారు.ఆమెకు హోవ్యతిరేకంగా నినాదాలు చేశారు.అటు..పోలీసులు లేకపోయుంటే తనపై దాడి జరిగేదని కంగనా చెప్పారు.తన కారును ఆపినవారు సిగ్గుపడాలని అన్నారు.అంతేకాదు..నన్ను కొట్టి చంపేవారని ఆందోళన వ్యక్తం చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఫిన్‌టెక్ విప్లవం రావాలి



ఢిల్లీ,తొలివెలుగు: డిజిటల్ ఇండియా ద్వారా పాలనలో మెరుగైన ఆవిష్కరణలు చేస్తున్నామన్నారు ప్రధాని మోడీ. ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ నిర్వహించిన ఇన్ఫినిటీ ఫోరం కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారాయన. టెక్నాలజీని అందిపుచ్చు కోవడంలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు.డిజిటల్ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం వల్ల మన దేశం ఈ రంగంలో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించిందన్నారు ప్రధాని.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/







# దోపిడీ ఫిక్స్..
# దటీజ్ ఫినిక్స్

## గులాబీ బినామీలతో.. వేలకోట్ల భూదందా!

క్రైంబ్యూరో, తొలివెలుగు:
ఫినిక్స్ కంపెనీ అనుకున్నది అనుకున్నట్లు జరగాలి.వాళ్లు కావాలనుకున్నభూమిలో కేసులున్నా..లిటిగేషన్లు ఉన్నా..ఇంకెలా ఉన్నా... రూల్సేవీ ఫినిక్స్ కు వర్తించవు.పైగా భూమి తమ పేరు మీద రిజిస్ట్రేషన్ అయింది. ఈ డాక్యుమెంటే కీలకం,ఇంకా ఎలాంటి టైటిల్ అడగొద్దంటూ అధికారులపై హుకుం జారీ చేస్తారు.తమకు ఇబ్బందులు అవుతాయని ఎవ్వరైనా ఒక ఆఫీసర్ చెప్పితే..వారికి అనుకూలమైన తీర్పును చిటికెలో పట్టుకొస్తారు. ఏండ్లకు ఏండ్లు తిరిగినా కాని పని వారికి మాత్రం రోజుల్లో అయిపోతుంది. ప్రతివాదుల వర్షన్ వినకుండానే భూములకు అన్నిఅనుమతులు ఇచ్చేస్తారు.ఆ అక్రమ అనుమతులతోనే

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

ఫినిక్స్ టార్గెట్ ప్రైమ్ ల్యాండ్సే!
ఎయిర్‌పోర్ట్‌కు ఏడు కిలీమీటర్ల దూరంలో..
ఇనాం భూముల్లో ఫినిక్స్‌దందా
పటేల్ ఇంజనీర్స్‌తో కాని పని..
ఫినిక్స్‌తో సాధ్యమా!
కోర్టు కేసులంటే లెక్కచేయని రేరా
గులాబీ బినామీల మైకంలో అధికారులు
2005లోనే చక్రం తిప్పిన టీ.ప్రకాశ్‌గౌడ్!

## ● రాహుల్ గాంధీ
# కౌన్‌హై?



హైదరాబాద్,తొలివెలుగు:
ఇంకొన్నినెలల్లో యూపీ ఎన్నికలు. గెలుపు కోసం పార్టీలన్నీతీవ్రంగా శ్రమిస్తున్నాయి.ఇలాంటి సమయంలో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.ఓ నేషనల్ ఛానల్ చర్చలో పాల్గొన్నఆయన..తనకు రాహుల్ గాంధీ ఎవరో తెలియదన్నారు.రాష్ట్రాల్లో తృణమూల్ కాంగ్రెస్ విస్తరణపై మాట్లాడిన ఒవైసీ..మమతా బెనర్జీ అలాగే పోరాటం చేయాలి.. అప్పుడు రెండు మూడేళ్లకు కాంగ్రెస్ ఘోరంగా పతనం అవుతుందని అన్నారు.అదే సమయంలో రాహుల్ గాంధీ ఎవరు..?ఆయన నాకు తెలియదు.. ఎవరికన్నా తెలిస్తే చెప్పండి అని వ్యాఖ్యానించారు.ఒవైసీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఒమిక్రాన్.. జరభద్రం

ఢిల్లీ, తొలివెలుగు:




భారత్‌లో రెండు కొత్త వేరియంట్ కేసులు నమోదు కావడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్వో హెచ్చరికలు జారీచేసింది. ఒమిక్రాన్‌లో చాలా మ్యుటేషన్లు ఉన్నాయి.పరిస్థితి ఆందోళనకరంగా మారే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని..ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఆగ్నేయాసియా ప్రాంతంలో గుర్తించిన రెండు కేసులు ఇవే అని స్పష్టం చేసింది.ఒమిక్రాన్ సంక్రమణం..రోగనిరోధక శక్తిని ఎదుర్కొనే సామర్థ్యం వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి.ఆ వేరియంట్లను త్వరగా గుర్తించి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## గండం తప్పిందా..!



విశాఖ,తొలివెలుగు: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది. దీని ప్రభావంతో గరిష్టంగా గంటకు 70–100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి.ఉత్తరాంధ్ర,దక్షిణ ఒడిశాలపై తుపాను ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది.నాలుగురోజులపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా,పశ్చిమ బెంగాల్, అసోం,మేఘాలయ ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తాయని ప్రకటించింది వాతావరణశాఖ.ముఖ్యంగా ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలో అతి భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మరో 11 మందికి?

హైదరాబాద్,తొలివెలుగు:హైదరాబాద్ వాసులను ఒమిక్రాన్ భయం వెంటాడుతోంది.అధికారికంగా కేసు బయటపడకపోయినా.. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వస్తున్న ప్రయాణికుల్లో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి.తాజాగా 11 మంది ప్రయాణికులకు కరోనా నిర్ధారణ అయింది.ఇప్పటివరకు విదేశాల నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన ప్రయాణికుల్లో మొత్తం 12మంది వైరస్‌బారిన పడ్డారు. వారందరినీ టిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు అధికారులు. యూకే నుంచి 9మంది, సింగపూర్ నుంచి ఒకరు, కెనడా నుంచి ఒకరు, అమెరికా నుంచి వచ్చిన ఒకరికి వైరస్ సోకింది. వీరందరి శాంపిల్స్‌ను జీనోమ్ సీక్వెన్స్‌కు పంపారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మోడీజీ..
## ఇది న్యాయమా?



ఢిల్లీ, తొలివెలుగు:

సాగు చట్టాలను రద్దు చేయాలంటూ ఏడాదికి పైగా రైతులు ఉద్యమం సాగించారు.ఈ క్రమంలో ఎంతోమంది మరణించారు. వారందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ప్రతిపక్షాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి.అయితే తమ దగ్గర మరణించిన వారి సమాచారం లేదని కేంద్రంపార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది.దీనిపై స్పందించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మోడీ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతుల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బీజేపీది థర్డ్ ప్లేసే!

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో బీజేపీది థర్డ్ ప్లేస్ అని అన్నారు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టీఆర్ఎస్‌తో దోస్తానా ఉండదన్న ఆయన.. కొట్లాటేనని చెప్పారు.ఎవరితో కలిసి పని చేయాలి అనేది ఢిల్లీలో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ● మల్లారెడ్డి అడ్డా..
## భూఆక్రమణల గడ్డ!

మేడ్చల్,తొలివెలుగు:అక్రమ వెంచర్లకు,అక్రమ భూదందాలకు మేడ్చల్‌జిల్లాఅడ్డాగా మారింది. అధికారుల నిర్లక్ష్యం..ప్రజా ప్రతినిధుల అండదండలు.. అధికారుల లాలూచీ తత్వంతో అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.పటేల్ పట్వారీ నా దిక్కుంటే ఎట్టెట్ట కొడతవో కొట్టురా మొగడా..అంటూ రాజకీయనాయకులఅండతోరెచ్చిపోతున్నారు కొందరు. మంత్రే మనదిక్కున్నడు ఇగ మనకేం భయం అని అందినకాడికి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఎలాంటి పర్మిషన్లు అవసరం లేదు...దస్త్రాలతోటి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బొమ్మ పడాల్సిందే!

హైదరాబాద్,తొలివెలుగు: సినీ ప్రముఖులతో తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ భేటీ అయ్యారు. భేటీ తర్వాత మీడియాతో మాట్లాడుతూ..ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని..ప్రజలు ధైర్యంగా థియేటర్‌కు వెళ్లి సినిమా చూడొచ్చని అన్నారుతలసాని.అలాగేథియేటర్ల మూత,ఆక్యుపెన్సీపై ప్రచారాన్ని కూడా ఎవరూ నమ్మవద్దని అన్నారు.కాగా ఇటీవల కరోనా కేసులు పెరుగుతున్ననేపథ్యంలో మళ్లీ లాక్‌డౌన్ అంటూ కొన్ని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరోవైపు మాస్క్ తప్పని సరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎంత కొంటారు..?
## పూటకో మాటొద్దు!

ఢిల్లీ,తొలివెలుగు:వరి ధాన్యం కొనుగోళ్లపై లోక్ సభలో కేంద్రాన్ని నిలదీశారు ఎంపీ నామా నాగేశ్వరరావు. మీరు ఎంత కొంటారో క్లారిటీ ఇస్తే ఇదే విషయాన్ని రాష్ట్ర రైతులకు చెబుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణ రైతాంగం మొత్తం రోడ్డు మీద ఉందన్న ఆయన.. కొనుగోళ్లపై కేంద్రం పూటకో మాట మాట్లాడుతోందని ఆరోపించారు. ఇది తెలంగాణ రైతుల సమస్య మాత్రమే కాదని.. దేశ రైతులదని చెప్పారు నామా. ఇప్పటిదాకా కేంద్రంతో ఆరుసార్లు చర్చలు జరిగాయని వివరించారు. తెలంగాణ రాకముందు ఉద్యోగాల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# గుండెజారి గల్లంతయ్యిందే!

ఆంధ్రా గుండెగా మారిన తెలంగాణ గుండె
తెలంగాణ సెంటిమెంట్‌కు కేసీఆర్ గుడ్ బై!
ఉద్యమం కథకంచికి.. ద్రోహులు కేబినెట్‌లోకి!
తెలంగాణ వచ్చాక ఎవరినీ ఎదగనివ్వని కేసీఆర్!
అనుమానం వస్తే పొగబెట్టడమే పాలసీ!
ప్రత్యేకరాష్ట్రానికి అడ్డంపడ్డ జగన్‌తో దోస్తీ
సారుగుండె.. ఈడా వుంటుంది.. ఆడా వుంటాది





హైదరాబాద్, తొలివెలుగు:

తెలంగాణ సెంటిమెంట్‌కు కేసీఆర్ నీళ్లు వదిలేసినట్టేనా..? అవును.. ఇది మేం చెప్పేది కాదు..కేసీఆర్ తీరుపై తెలంగాణవాదులు అనుకుంటున్న మాట ఇది.తెలంగాణ సెంటిమెంట్ కు కేసీఆర్ గుడ్‌బై చెప్పారని బల్లగుద్దిమరీ చెబుతున్నారు.దానికిఅనేకకారణాలను కూడా వివరిస్తున్నారు.”రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ఇక నుండి ఫక్తు రాజకీయ పార్టీ”అని కేసీఆర్ ప్రకటించారు.దానిఅర్థంఇక నుండి ఉద్యమ ఆనవాళ్లు తమ పార్టీలో ఉండవని చెప్పినట్లే.అలా ప్రకటన చేశారో లేదో.. వెంటనే తెలంగాణ ద్రోహులంతా గులాబీ కండువాలు కప్పేసుకున్నారు.ఉద్యమ సమయంలో వెన్నంటే ఉన్నవారిని కాదని బయటనుంచి వచ్చిన వారికే ప్రాధాన్యత కల్పించారు.ఆనాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలు, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు,చేస్తున్న ప్రకటనల ఆధారంగా ఆయన తెలంగాణ సెంటిమెంట్‌కు గుడ్ బై చెప్పారని అంటున్నారు తెలంగాణ వాదులు. రాష్ట్రం ఏర్పడిన తొలిరోజుల్లో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు
శనివారం, 04 డిసెంబర్ 2021

## కరోనా పెరుగుతోందా?

ఢిల్లీ,తొలివెలుగు: ఇండియాలో కరోనా కేసులు మళ్ళీ పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో కొత్తగా 9,216 కొత్త పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు 391 మంది ఈ మహమ్మారి కారణంగా మృతి చెందారు. 8612 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 99,976 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గడిచిన హా24 గంటల్లో కొత్తగా 73,67,230 మందికి వ్యాక్సిన్ వేయగా ఇప్పటి వరకు1,25,75,05,514 మందికి వాక్సిన్ వేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆ పని గుప్తనిధుల కోసమేనా?

ఆదిలాబాద్,తొలివెలుగు: వ్యవసాయ క్షేత్రంలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన సంఘటన ఆదిలాబాద్‌జిల్లాలోచోటుచేసుకుంది. స్థానికులుతెలిపిన వివరాల ప్రకారం.. సిరికొండ మండలం కొండాపూర్ గ్రామ శివారులోని ఓ వ్యవసాయ భూమిలో పెద్ద ఎత్తున గుంతలు తెల్లారే సరికి దర్శనమిచ్చాయి. గుప్త నిధుల కోసంమే తవ్వకాలు జరిపినట్టు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. మండల పరిధిలోని పలుచోట్ల తరచుగా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుగుతుండటంతో అనుమానాలు వ్యక్తమవు తున్నాయని గ్రామస్తులు చెపుతున్నారు. అయితే ఇటీవల గుప్తనిధుల వేటకు వెళ్లన ఓ వ్యక్తి ఉట్నూర్ ప్రాంతంలో మరణించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సీఎం జగన్‌కు ఛాలెంజ్

అమరావతి,తొలివెలుగు: భారీ వర్షాలతో రాష్ట్రంలో అపార పంట.. ఆస్తి..ప్రాణ నష్టం వాటిల్లిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్నిఈ వర్షాలు పూర్తిగా ముంచేశాయన్నారు. మానవ తప్పిదం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇసుక మేటలు వేసిన భూముల్లో ఎకరాకు రూ. 5 వేలు ఇస్తామంటున్నారు. మేం ఎకరాకు రూ. 50 వేలు ఇస్తాం.. ప్రభుత్వంచేసిచూపించాలనిరామకృష్ణఛాలెంజ్‌చేశారు. ఆక్రమణలు.. అక్రమ కట్టడాలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. జగన్ సీఎం అయ్యాక..ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇంకెన్నిప్రాణాలు పోవాలి!

హైదరాబాద్,తొలివెలుగు:వడ్లను రోడ్ల మీద,కల్లాల్లో పెట్టుకుని ఎప్పుడు కొంటారో తెలియక కుప్పల మీదే రైతుల గుండెలు ఆగిపోతుంటే,యాసంగివడ్ల మీద రాజకీయాలు చేస్తున్నారు. మీ డ్రామాలకు ఇప్పటికే 10 మంది రైతుల గుండెలు ఆగిపోయాయి. ఇవాళ మరోఇద్దరు..ఇంకెంత మంది రైతులు చస్తే మీ కండ్లు చల్ల బడుతాయి కేసీఆర్ గారు..?అంటూ వైటీపీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. ఇంకెంత మందిని బలితీసుకొంటారని నిలదీశారు. రైతులను కోటీశ్వరులను చేశాం, కార్లల్లో తిరుగుతున్నారు అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఎద్దేవ చేశారు షర్మిల. రైతులు కోటీశ్వరులు కావడం కాదు మీరు ఉరికొయ్యకు ఉరి వేస్తున్నారని.. పంట కొనక కాటికి పంపుతున్నారని..ఒక్కసారి ఫాంహౌస్ మత్తు నుంచి బయటికి వస్తే తెలుస్తుందని మండిపడ్డారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డబ్బు.. దొంగ దగ్గర దాస్తారా?

విజయవాడ,తొలివెలుగు:ఎన్టీఆర్‌యూనివర్సిటీ ఉద్యోగస్తులు చేస్తున్న నిరసనదీక్షకుమద్దతు పలికారుజనసేన నేత పోతిన వెంకట మహేష్. రాబోయే రోజుల్లో ఉద్యోగస్తుల జీతాలు,పెన్షన్ మెయింటెనెన్స్ ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వాన్నిఅభ్యర్ధించక తప్పదన్నారు. యూనివర్సిటీ నిధులు 440 కోట్ల రూపాయలు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు బదలాయించడం కరెక్ట్ కాదని మండిపడ్డారు మహేష్. అడిగిన నిధుల కంటే ఎక్కువగా నిధులు మళ్లించిన వైస్ ఛాన్సలర్ శ్యామ్ సుందర్ ముఖర్జీ ఏంఆశించి ఈ పని చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డైలాగులు.. సవాళ్లు.. అంతేనా!

విజయవాడ, తొలివెలుగు:పోలవరం ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ఏపీ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ లక్ష్మీనారాయణ. ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై ప్రశ్నించే హక్కు ప్రతీ పౌరుడికి ఉంటుందని చెప్పారు. బాధ్యతతో సమాధానం చెప్పాల్సిన మంత్రిఅసహనంతో ఊగిపోతూ.. ప్రశ్నించిన మీడియాపై, విమర్శకులపై నోరు పారేసుకోవడం సరికాదని మండిపడ్డారు. 2021 డిసెంబరు నాటికి పోలవరాన్ని పూర్తి చేసి చూపిస్తామని శాసనసభలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా ప్రకటించింది మీరే కదా..?ప్రాజెక్టు ఎత్తును కొలుచుకోవడానికి టేప్ తెచ్చుకొమని సవాల్ చేసింది మీరే కదా? కాస్త విజ్ఞత ప్రదర్శించడం నేర్చుకోవాలని సూచించారు లక్ష్మీనారాయణ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అది దుర్మార్గం కాదా!

మంగళగిరి,తొలివెలుగు:టీటీడీలో పనిచేస్తున్న ముగ్గురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని టీడీపీ నేత అశోక్ బాబు మండిపడ్డారు. అధికారంలోకి వస్తే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను మూడు నెలల్లో రెగ్యులరైజ్ చేస్తామని జగన్ మాట తప్పారనిఅన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకు సస్పెన్షన్ వేటు వేయడం సరికాదన్నారు అశోక్ బాబు. ఇప్పటికైనా కార్మికుల డిమాండ్లను నెరవేరుస్తూ ముగ్గురు ఉద్యోగులపై వేసిన సస్పెన్షన్‌వేటును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులపై కూడా అరాచకమేనా?

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కమలం..గులాబీ..మధ్యలో వరి

ఢిల్లీ,తొలివెలుగు:






వరి కొనుగోళ్ల విషయంలో రాజ్య సభలో హాట్ డిస్కషన్ జరిగింది. టీఆర్ఎస్,బీజేపీ నేతల మధ్య వాదనలు కొనసాగాయి. ముందుగా బాయిల్డ్ రైస్ ఎంత కొంటారో కేంద్రం స్పష్టత ఇవ్వాలని టీఆర్ఎస్ ఎంపీ కేశవరావు డిమాండ్ చేశారు. రకాలతో సంబంధం లేకుండా వరి ధాన్యం మొత్తం కొనాలన్నారు. కేకే అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సమాధానం ఇచ్చారు. ప్రతీ ఏడాది వరి కొనుగోళ్లను పెంచుతూ పోతున్నామన్నారాయన. ఖరీఫ్ సీజన్ తర్వాత యాసంగి గురించిఆలోచిద్దామనితెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దీన్ని కూడా రాజకీయం చేయడం కరెక్ట్ కాదన్నారు పీయూష్. తర్వాత మాట్లాడిన కేకే..గతేడాది 94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నారని..ఈ ఏడాది ఇప్పటివరకు 19 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే తీసుకున్నారని అన్నారు. ఇంకా ఎంత కొంటారో కేంద్రం చెప్పాలని డిమాండ్ చేశారు. కేకేవ్యాఖ్యలపై స్పందించిన పీయూష్.. బాయిల్డ్ రైస్ ఇవ్వమని గతంలో తెలంగాణ లేఖ ఇచ్చిందని చెప్పారు. మళ్లీ ఇప్పుడు బాయిల్డ్ రైస్ కొనాలని కోరడం సరికాదన్నారు. వరి లెక్కలను తెలంగాణ సరిగ్గా నిర్వహించడం లేదని ఆరోపించారు. ఈ సీజన్‌లో ఇస్తామన్న ధాన్యం ఇంకా ఇవ్వలేదన్న పీయూష్..ఇంకా 29 లక్షల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

రాజ్యసభలో హాట్‌హాట్ చర్చ
కేంద్రం స్పష్టత ఇవ్వాలన్నకేకే
ప్రతీ ఏటా కొనుగోళ్లు పెంచుతున్నాం..
ప్రతీదీ రాజకీయం చేయొద్దు
తెలంగాణ సర్కార్ తీరుపై పీయూష్
ఐదేళ్లుగా సాగునీటిపై భారీ ఖర్చుచేశాం!
కేంద్రం అర్థం చేసుకోవాలన్నటీఆర్ఎస్

## మహిళ.. పరుగోపరుగు

హైదరాబాద్,తొలివెలుగు: విదేశాల నుంచి వచ్చిన ఓ మహిళ చేసిన హల్ చల్ అందరికి చెమటలు పట్టించింది. కుత్బుల్లాపూర్ గణేష్ నగర్ కు చెందిన ఓ మహిళ గురువారం విదేశాల నుంచి హైదరాబాద్ కు వచ్చింది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో కోవిడ్ పరీక్షలు నిర్వహించారు అధికారులు. పాజిటివ్‌గా తేలడంతో హాస్పిటల్‌కి తరలిస్తుండగా అధికారుల కండ్లు కప్పి అక్కడ నుండి తప్పించుకుంది. కంగారు పడ్డ అధికారులు ఆమె పాస్ పోర్ట్ ఆధారంగా అడ్రస్ ను గుర్తించి స్థానిక జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సీఐ బాలరాజు, వైద్యశాఖ అధికారులు మహిళ నివాసానికి చేరుకున్నారు. కానీ అక్కడి నుండి కూడా తప్పించుకునే ప్రయత్నం చేసింది ఆ మహిళ. స్థానికుల సాయంతో అదుపులోకి తీసుకుని గచ్చిబౌలిలోని టిమ్స్‌కు తరలించారు. కుటుంబ సభ్యులను కూడా ఐసోలేషన్‌కు తరలించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నేనున్నాగా.. భయమొద్దు!

హైదరాబాద్,తొలివెలుగు:



ఒమిక్రాన్ కొత్త వైరస్ వచ్చిందని ప్రజలు భయపడొద్దని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కరోనాను ఎదుర్కోవడం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. 2.51 కోట్ల మంది మాత్రమే మొదటి టీకా వేసుకున్నారు. ప్రతీ ఒక్కరూ 2 టీకాలు వేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా 80లక్షల వాక్సిన్లు స్టాక్ ఉన్నాయి. ఓటు కోసం వచ్చినట్టు..ఇంటింటికి వచ్చి వాక్సిన్ వేయిస్తాం. ప్రజలు సహకరించాలని కోరారు. ఒమిక్రాన్ వేరియంట్ ఇంకా మన రాష్ట్రానికిరాలేదు..కర్ణాటకలో వచ్చిందని కేంద్ర వైద్య అధికారులు చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం ఏం లేదన్నారు హరీష్ రావు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తవ్వేకొద్దీ..!




హైదరాబాద్, తొలివెలుగు:తెలుగు అకాడమీ నిధుల గల్లంతు కేసులో మరొకరిని అరెస్ట్ చేశారు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు. 12వ నిందితుడిగా ఉన్నయోహాన్ రాజు భార్య ప్రమీలారాణి ని పీటి వారెంట్ పై విజయవాడలో అరెస్ట్‌చేశారు పోలీసులు. అలాగే మరో వైపు నిధుల రికవరీపై కూడా దృష్టి పెట్టారు. ప్రధాన సూత్రధారులు చుండూరు వెంకట సాయి కుమార్,నండూరి వెంకట రమణ కలిసి వైజాగ్ శివార్లలో రియల్ ఎస్టేట్ వెంచర్‌లో ప్లాట్లుకొనుగోలు చేసినట్టుగా పోలీసులు గుర్తించారు. నిందితుల డబ్బు చెల్లింపులకు సంబంధించి హావివరాలు ఇవ్వాలని రియల్ ఎస్టేట్ సంస్థ యజమానిని కూడా పోలీసులు కోరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 2 కోట్ల ఫాలోవర్స్!

హైదరాబాద్,తొలివెలుగు:

హీరోయిన్ సమంత చైతూకు గుడ్ బై చెప్పాక..కెరీర్ లో స్పీడ్ పెంచింది. దీనికితోడు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. 20 మిలియన్ల ప్లస్ ఫాలో వర్స్ ను సొంతం చేసుకుంది. ఇదే విషయాన్నిచెబుతూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఓ పోస్టర్‌ను పెట్టింది. అలాగే తన ఫాలోవర్స్‌కు థాంక్స్ తెలిపింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



# ఒమిక్రాన్..బ్రహ్మాస్త్రం ఇదేనా..!

లండన్,తొలివెలుగు:






ప్రపంచ దేశాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటేమాట.. ఒమిక్రాన్. ఈ కొత్త వేరియంట్ దెబ్బకు మళ్లీ పాత రోజులు గుర్తుకొస్తున్నాయి. కొన్నిచోట్ల ఆంక్షలు కూడా షురూ అయ్యాయి. భారత్‌లోనూ కేసులు బయటపడడంతో ఆందోళన నెలకొంది. అయితే ప్రపంచాన్ని వణికిస్తున్నకొత్త వేరియంట్‌కు సరికొత్త యాంటీబాడీ చికిత్సను బ్రిటన్‌లోని వైద్య నియంత్రణ సంస్థ ద మెడిసిన్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్ రెగ్యులేటరీ ఏజెన్సీ ఆమోదించింది. సోత్రోవిమాబ్ అనే ఈ ఔషధాన్ని సింగిల్ మోనోక్లోనల్ యాంటీబాడీలతో తయారుచేశారు శాస్త్రవేత్తలు. ఇది ఒమిక్రాన్ లాంటి వేరియంట్లపై సమర్థవంతంగా పనిచేస్తుందని భావిస్తున్నారు. ఇది సురక్షితమైనఔషధమని,తీవ్రస్థాయిలో అనారోగ్యం ముప్పు ఉన్నవారికి బాగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. సోత్రోవిమాబ్‌ను రక్తనాళాల ద్వారా 30 నిమిషాల పాటు అందిస్తారు. వ్యాధి లక్షణాలు అధికంగా ఉన్నప్పుడు ఆసుపత్రి పాలు కాకుండా, మరణం బారిన పడకుండా 80 శాతం మేర ఇది రక్షిస్తుందని క్లినికల్ ట్రయల్స్‌లో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

ఒమిక్రాన్ పేరు వింటేనే వణుకు
భారత్‌లోనూ పెరుగుతున్నకేసులు
మళ్లీ మొదలవుతున్నఆంక్షలు
ఒమిక్రాన్‌కు మందు కనుగొన్నబ్రిటన్!
సోత్రోవిమాబ్‌తో ఒమిక్రాన్ కు చెక్!